
# పడుచు కోరిక

పి.వి.ఆర్. శివకుమార్



తలుపులు వేసి, లోపలికి వచ్చిన చిన్నమ్మకేసి చూస్తూ అడిగాడు జనార్దనం.

"వాళ్లు వెళ్లారా ?"

"ఆ !" అంది చిన్నమ్మ.

"కారు మలుపు తిరిగిందా ?"

"ఈపాటికి చౌరస్తా గూడా దాటేసి వుంటుంది. ఏం ?"

జవాబు చెప్పకుండా గబుక్కున ఆమె చెయ్యిపట్టి దగ్గరకు లాక్కుని బుగ్గమీద గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు జనార్దనం.

ఊహించని యీ సంఘటనకి విస్తుపోయి, దూరంగా జరుగుతూ బుగ్గ తుడుచుకుంది చిన్నమ్మ.

"ఛీ ! ఏం పనండీ ఇది ?" అంది. సిగ్గుతో ఎర్రబడ్డ ఆ మొఖంచూస్తే నరదా వేసింది జనార్దనానికి.

"ఏమ్మాయ్-తప్పపనా ?"

"చాల్లే-వూరుకోండి." అంది ఆమె — అంతకన్నా ఏమనాలో తెలీక.

"చిన్నీ !"

ఉలిక్కిపడింది చిన్నమ్మ. ఈ పిలుపుతో జనార్దనం ఆమెని చాలా అరుదుగా పిలుస్తాడు-వింతో ఉద్రేకమో, ప్రేమో కలిగినప్పుడే!

అందుకే ఆమె ఉలిక్కిపడింది.

"వంట అయిపోయిందా ?"

"ఆ. అయిపోయింది."

"వీళ్లు రాత్రి పదకొండు గంటలదాకా రారు కదూ!"

"అంత టైం అవుతుందా ?"

"రవీంద్ర భారతిలో ప్రోగాం అంటే — తప్పకుండా పది దాటుతుంది. ఇంత దూరం వచ్చేసరికి పదకొండవుతుంది."

"ఊహూఁ !"

"అందుకే ... నేనోటి చెప్తాను. మారు చెప్పకూడదు నువ్వు."

"ఏమిటదీ?"

సిగ్గుపడ్డట్టు తల దించుకున్నాడు జనార్దనం. అది చూసి నవ్వొచ్చింది చిన్నమ్మకి.

"ఏమిటీ అంతసిగ్గూ ?"అందినవ్వుతూనే.

"ఛీ...నాకు సిగ్గా ?" రోషంగా తల పైకెత్తాడు, "సిగ్గు కాదు గానీ-చాన్నాళ్ళుగా ఓ కోరికుంది చిన్నీ!"

ఇలా మనిద్దరమే ఏకాంతంగా వుండాలని! ఎప్పుడూ ఇంట్లో పెద్దవాళ్లో, పిల్లలో ఎవరో ఒకళ్లు — సంతలాగా!... మనిద్దరం మాత్రమే వుండటం ఎంత అరుదై పోయింది!"

ఏదో ఆలోచనలోంచి మాట్లాడుతున్నట్టుగా ధ్వనిస్తున్న అతని కంఠం ఆమెకి విచిత్రంగా వినిపించింది. ఆశ్చర్యంగా అతని కేసి చూస్తోంది.

"...అవును చిన్నీ! యిన్నాళ్లకి దొరికింది యీ అరుదైన అవకాశం. ఇది ఉపయోగించుకోవాలనే నా కోరిక."

"అంటే?"

"మనిద్దరం—ఇప్పుడు సినిమాకి వెళ్దాం"

"ఆఁ!"

"అవును. మళ్లీ పదిలోపే వచ్చెయ్యొచ్చు వీళ్లకి తెలీకుండానే!"

"ఛీ! మనిద్దరమే...సినిమాకా?"

"ఏం-తప్పా?"

మళ్ళీ అదే మాట! తాళి కట్టిన భర్త సినిమాకి రమ్మంటే తప్పెలా అవుతుందీ?

# ధర్మపథం —బులుసు వేంకటరమణయ్య.

## భగవద్దర్శనం

ఆత్మసంయమనం కలిగి తనస్సమాధినిష్ఠులై 'భగవంతుడు కానరాలేదే?' అని పరితపించేవారికే ఒకప్పుడు భగవద్దర్శనప్రాప్తి కలుగుతుంది.అలా భగవంతుని చూచినవారిలో రామకృష్ణ పరమహంసను తొలుత చెప్పవలసి ఉన్నది.

ఒకప్పుడు ఒక భక్తుడు శ్రీరామకృష్ణులను దర్శించి "స్వామీ! తమరు భగవంతుణ్ణి దర్శిస్తూ ఉంటారట! భగవద్దర్శన భాగ్యం నాకు లభించ చెయ్యండి" అని అడిగాడు.

భగవద్దర్శనమనేది ఇంటిలో స్టాకులో ఉన్న వస్తువును తీసి యితరులకు ఇచ్చేమాదిరి సులభమైనదని అతని అభిప్రాయమో,ఏమో?

దానికి శ్రీపరమహంస చెప్పిన సమాధానం యిది–"భగవంతుని చూడవచ్చును. ఎందుకు చూడలేమూ? అయితే కేవలం అట్టి కోరిక ఉన్నంతమాత్రాన ఆయన దర్శనం ఇవ్వడు. గట్టి ప్రయత్నం కావాలి. స్థిరబుద్ధితోను, నియమంతోను, సంపూర్ణమైన మనస్సుతోను జపధ్యానాలు చెయ్యాలి. అది సాధ్యం కాకపోతే ఇతరాలోచనలన్నిటినీ విడిచిపెట్టి, సర్వదా భగవన్నామశ్రవణ, మనన, సంకీర్తనలతో కాలక్షేపం చెయ్యవలెను. ఇలా చేస్తే తప్పక ఆయన దర్శనమిస్తాడు. పెరుగును విసుగు లేకుండా చిలికితేనే గాని మనకు వెన్న లభిస్తుందా? లభించదుగదా!"

"అయ్యో! భగవంతుడు కనబడలేదే!"అనే వ్యాకులమైన మనస్సుతో–తహ తహ తో కర్మలను ఆచరిస్తే తప్పకుండా ఫలం లభిస్తుంది.

దీనికి ఉదాహరణంగా పరమహంస ఒక కథ చెప్పారు. ఒక గ్రామంలో ఒకరి బిడ్డకు చాలా జబ్బు చేసింది. బ్రతుకుతాడనే ఆశ లేదు. ఎందరో వైద్యులు పెదవి విరచారు. చివరికొక వైద్యుడు "ఆశ లేదు కాని, ఒక మందు తయారుచేసి యిస్తే బ్రతికితే బ్రతకవచ్చు. దానిని తయారు చెయ్యడానికి శవం పుర్రెలో స్వాతివాన చినుకులు పడవలెను. ఆ చినుకుల్లో నాగుపాము విషం కక్కవలెను. దానితో మందు తయారుచెయ్యవలెను. ఇది సాధ్యమైన పనిగా తోచదు' అన్నాడు. పిల్లవాని తండ్రి ఎంతో శ్రమపడి పుర్రెను సంపాదించాడు. దైవవశాత్తు స్వాతివాన చినుకులూ అందులో పడ్డాయి. అతడు దైవాన్ని ప్రార్థిస్తూ 'దైవమా!నీ దయవల్ల పుర్రెదొరికి స్వాతిచినుకులు పడ్డాయి. పాము విషం కూడా అనుగ్రహించు' అని ప్రాధేయ పడ్డాడు. ఇంతలో ఆ పుర్రెవున్నచోట ఒక కప్ప దుముకు చుండెను.దగ్గర పుట్టలోంచి ఒక నాగుపాము బయటకు వచ్చినది. దాన్ని తప్పించుకొనుటకు కప్ప ఆ పుర్రెమీదనుంచి దాటినది.పాము నోరు తెరచి దానిని పట్టుకొనుటకు పుర్రెను దాటునప్పుడు నోటిలోని విషం కొంచెం ఆ పుర్రెలో పడింది. పిల్లవాని తండ్రి ఆనందానికి మేరలేదు. దానిని తీసుకొని పోయి మందు తయారుచేయించి పొయ్యగా బాలుడికి అపాయం తప్పింది. క్రమంగా కోలుకొన్నాడు. అతని తహతహపాటుతోడి ప్రయత్నానికి దైవం కరుణచూపి తోడుపడ్డాడు. అలాగే సరియైన ప్రయత్నం వుంటే దేవునికి కరుణ కలుగుతుంది. కనబడమంటే కనబడతాడు కూడా.

---

కానీ తమ పరిస్థితి?? అయినా ఇదేం కోరిక?

"ఏం, మాట్లాడవు? వారానికో రోజు పిల్లల్ని కూడా వదిలేసి రాజు వాడి భార్యతో వెళ్ళట్లేదూ?"

ఇంత చిన్న కోరిక తీర్చుకోవటంలో తప్పేమిటి? ఒకళ్ళకి సిగ్గు పడాల్సిన పనేముంది?"

"ఏమీ లేకపోతే–వాళ్ళు వచ్చేలోగా తిరిగి వచ్చెయ్యాలనీ, వాళ్ళకి తెలియ కూడదనీ –

## పడుచు కోరిక

విందుకు అనుకుంటున్నారు?"

ఎదురు ప్రశ్న వేసింది చిన్నమ్మ.

రెండు నిముషాలు ఆలోచించి అన్నాడు,

"...ఏమిటో, రాజుకి తెలిసేలా వెళ్ళటం వా కిష్టముండదు."

"అందుకే..."

"ఏమి టందుకే? ఇప్పుడు వాడికి తెలియదుగా!"

"అది నిజమే! కానీ..."

"ఏం ఫర్వేదోయ్. ప్లీజ్.."

భర్త అలా బ్రతిమలాడు తుంటే ఏం అనాలో అర్థంకాలేదు.

"త్వరగా వచ్చెయగలమా?"

"నీకెందుకూ– ఆ బాధ్యత నాది. కమాన్ టాయిలెట్ పూర్తికానీ మరి!" బుగ్గ మీద చిటికేస్తూ భర్త అన్నమాటలకి సిగ్గుపడి, నవ్వి లోపలికి నడిచింది చిన్నమ్మ.

ఒకరకమైన ఉద్వేగ మన స్థితిలోనే ఇద్దరూ తయారయి, బయట పడ్డారు. పనివాణ్ణి పిలిచి, 'మేం పదిగంటల లోపే వచ్చేస్తాం. యిల్లు జాగర్త' అనిచెప్పాడు జనార్దనం.

"నడిచే వెళ్తామా?" అడిగింది చిన్నమ్మ.

"అవును. యీ దగ్గరి థియేటర్ కే!"

"ఏం సినిమా?"

పేరు చెప్పాడు జనార్దనం. ఆశ్చర్యపడింది చిన్నమ్మ.

"ఇంగ్లీషు సినిమాకా!"

"అవును. ఏం– అర్థం కాదనా?...." దగ్గరగా మొహం పెట్టి అన్నాడు "...భాష అర్థం కాకపోయినా, అర్థం అయే రసవత్తర దృశ్యాలు చాలా వుంటాయిలే!"

'ఛీ..' అంటూ రెండడుగులు దూరం జరిగింది చిన్నమ్మ. నడుస్తున్నంత సేపూ ఏదో చెప్తూనే వున్నాడు జనార్దనం. వింటున్నట్టే 'ఊఁ' కొడుతోంది చిన్నమ్మ కానీ, ఆమె ఏమీ వినటం లేదు. చుట్టు పక్కల జంటల్నే పరికిస్తోంది శ్రద్ధగా. వాళ్ళని చూస్తుంటే, తమని వాళ్ళతో పోల్చుకుంటే ఏదో నిస్పృహ–ఏదో వెలితి- అంతలోనే ఏదో సంతోషం– ఏదో అనంతమైన తృప్తి!

అన్యమనస్కంగానే నడుస్తోంది. థియేటర్ సమీపించారు లోపలికి నడిచారు. కౌంటర్ దగ్గరకు పోబోతుండగా, "హలో! నమస్కారం సార్" అన్నమాట వినిపించి, ఉలిక్కిపడిచూశాడు జనార్దనం. థియేటర్ మేనేజర్ కనిపించాడు.

"ఏమిటిసార్–సినిమాకి వచ్చారా?"

'వెధవ ప్రశ్న' అనుకున్నాడు. అతను నవ్వుతూ దగ్గరకు వచ్చాడు. 'చిన్నమ్మగారు కూడా వచ్చారే! నమస్కారమమ్మా'' అన్నాడు. ఆమె తడబడింది.

"రాజాగారు... ఎవ్వరూ రాలేదా?... ఓహో...యివాళ రవీంద్ర భారతి లో ప్రోగ్రాంకి ఆయన చీఫ్ గెస్ట్ కదూ!" అన్నాడతను.

"మీకు తెలుసేమిటి?" అన్నాడు జనార్దనం కాస్త గర్వంగా– "వాళ్ళే గెస్ట్‌గా పిల్చారని?"

"భలేవారే! తెలీదు మరి! నాకూ ఇన్విటేషనొచ్చింది సరే పదండి– బాల్కనీలో కూర్చుందుగానిరి!" అన్నాడు.

అతడలా కనబడటం సుతరామూ నచ్చలేదు జనార్దనంకి. ఇంతసేపూ– ఇందరిలో వున్నా లాము వంటరిగానే వున్నారు. తెలిసినవాడు కనబడి ఆ ఆనందం దూరం చేశాడు.

"ఫర్వాలేదు. నేను టికెట్లు కొంటాను"

"ఇంకా నయం. పదండి... పదండి"

మరో మాటకి అవకాశ మివ్వకుండా ముందుకి దారితీశాడు అతను. వెనకే నడిచారు విధిలేక వాళ్ళిద్దరూ. థియేటర్లో కూర్చో పెట్టి, అతను వెళ్ళిపోయాడు.

సినిమా మొదలయింది. నెమ్మదిగా చిన్నమ్మ భుజంమీద చెయ్యి వేశాడు జనార్దనం ఆ చేష్టకి పులకరించినట్లయింది చిన్నమ్మ. తన తలని అతడి పక్కకి వాల్చింగి

"హీరోయిన్ బాగుందోయ్" అన్నాడు జనార్దనం, చిన్నమ్మ తల దగ్గరగా నోరు పెట్టి.

"ఊఁ.. హీరోయిన్ అందాలూ తెలుస్తున్నాయే అయ్యగారికి"

"ఆహాఁ.. నీకన్న అందంగా లేదులే."

"చాల్లెండి! చూడనిస్తారా సినిమా?"

"పోదూ– వెధవ సినిమాకోసం వచ్చామా ఏమిటి?"

"ఊరుకోండి!"

"ఊరుకోవటానికేనా వచ్చింది?"

"ఛీ.. ఎవరైనా చూస్తారు. ఏమిటిది?"

"తప్పేముంది? భార్యా భర్తలమేగా–"

"బావుంది"– అంటూ కుర్చీకి అటు చివరగా జరిగి కూర్చుంది చిన్నమ్మ.

సినిమా పూర్తయేలోగా ఎన్నిసార్లు అలా జరిగిందో యిద్దరూ లెక్క పెట్టలేదు.

రష్‌లోంచి నెమ్మదిగా బయట పడ్డారిద్దరూ.

తొలిరేయి వధువు తెలిచీరెలా మెరుస్తోంది పాలవెన్నెల! ఆ చీరె జలతారులా జాలువారుతున్నాయి చంద్రుడి కిరణాలు!

"ఆహా! ఎంత బావుంది!" అన్నాడు జనార్దనం.

ముసి, ముసిగా నవ్వింది చిన్నమ్మ.

ఇల్లు సమీపిస్తుండగా యిద్దరిలోనూ ఆ మైకం దిగిపోయినట్లయింది.

"వాళ్ళు వచ్చేసి వుండరుగా!" జేలగా అందామె.

"అప్పుడే రార్లే!" అన్నాడు అతను.

కాంపౌండ్‌లోకి రాగానే యిద్దరి గుండెలూ ఒక్కసారిగా ఆగిపోయాయి. వరండాలోనే సోఫాలో కూర్చుని ఏదో బుక్ తిరగేస్తున్నాడు రాజా!

జనార్దనాన్నీ, చిన్నమ్మనీ చూస్తూనే సోఫాలోంచి లేచాడు.

"ఎంతసేపయిందీ వచ్చి?" తడబాటుగా అడిగాడు జనార్దనం.

"ఓ అరగంటయింది. త్వరగానే అయిపోయింది మీటింగ్, కల్చరల్ ప్రోగ్రాంకి ఆగలేదు నేను"–

"మేము...మేమలా ... మన శాస్త్రిగారింటికి వెళ్ళామనీ...ఆయన లేడు..."

"నాకు రవీంద్ర భారతిలో సినిమా థియేటర్ మేనేజర్ కన్పించాడు నాన్నగారూ!" అన్నాడు ముసిముసిగా నవ్వుతూ రాజా.


(గ్రామ్స్) : "కామాక్షి సిల్క్స్"

ఫోన్ : 77375

సంక్రాంతికి ప్రత్యేక రిబేటు

**15-1-77** వరకు **10% + 10%** రిబేటు ఇవ్వబడును.

స్త్రీల సౌందర్యాభివృద్ధికి వలయు అసలైన వెండి జరీతో తయారయిన కంచి పట్టుచీరలు, లంగాలు

కంచి ధరలకే విజయవాడ బ్రాంచిలో లభించును.

అసలైన వెండి జరీతో తయారయిన సేలం పంచెలు, కండువాలు, రెక్కచాపులు, చీరలు,

సేలం ధరలకే మా విజయవాడ బ్రాంచిలో లభించును.

కంచి కామాక్షమ్మ పట్టు చేనేత కో-ఆపరేటివ్

సొసైటీ లిమిటెడ్ – G-1612

హెడ్డాఫీసు : 168-A, గాంధీరోడ్డు, కంచి.

బ్రాంచిలు : (1) మసీదు వీధి, ఏలూరురోడ్డు, *విజయవాడ-520002.*

(2) 27-2వ అగ్రహారం, *సేలం-1.*

**1-1-77 నుండి 10-2-77 వరకు జరిగే హైదరాబాదు ఎగ్జిబిషన్‌లో**

**మా స్టాలును దర్శించండి.**

కె. యస్. పార్ధసారధి,
అధ్యక్షులు.

టి. ఇ. జ్ఞానసుందరం బి.ఏ.
కార్యదర్శి.

Savita